197

# భారతీయుల పూర్వసాంఘిక చరిత్రము

శ్రీ కవికొండల వెంకటసత్యనారాయణమూర్తి గారు

## వర్ణములు

ఆర్యులు మొదట భారతదేశమునకు వలసవచ్చిన కాలములో భారతదేశములోని ప్రజలు ఆర్యులనియు ననార్యులనియు రెండు వర్ణములుగా నుండి ఇచ్చట వర్ణశబ్దమునకు రంగు అని మాత్రమే అర్థము చెప్పకొప్పు. ఆర్యులు శ్వేతవర్ణులుగను అనార్యులు అసితవర్ణులుగను నుండెడి వారు.

## ఋగ్వేదులు-యజుర్వేదులు

ఈయార్యులు పశువులను కాచుకొనుచు నదులయొడ్డులను నివసించుచుండిరి. వీరు నివసించు ప్రదేశములకు గోత్రములని పేరు. గోత్రమనఁగా పశువులు నివసించు ఆవరణము లేక పశువులదొడ్డి యని యర్థము. ఒక్కొక్క గోత్రము అందలి ప్రధానపురుషుని నామముతో పిలువఁబడుచుండెడిది. అనఁగా వసిష్ఠుఁడు యజమానిగాఁ గల గోత్రము వసిష్ఠగోత్రమనియును భారద్వాజుఁడు యజమానిగ గల గోత్రము భారద్వాజగోత్రమనియును పిలువఁబడుచుండెడివి. ఇట్లు మొదట సింధునదీతీరమునను, సింధువున కుపనదులగు శతద్రు, స్తోమ, సరస్వతి, అసిక్ని మున్నగు నదముల తీరములను ఆర్యులు కొంతకాలము నివసించిరి. ఈ ప్రాంతమున నివసించిన కాలముననే ఋగ్వేదము వ్రాయుట ప్రారంభింపఁబడెను. ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట ఆర్యులలో కొంతసంఘమువారు వచ్చి గంగా యమునా నదీతీరములయందును వాని యుపనదుల తీరములయందును ప్రవేశించిరి. యజ్ఞయాగాది కర్మములయందు వారికిని వీరికిని కొంచెము భేదము కలదు. ఈ రెండవ తెగవారు కొంతకాలమునకు యజుర్వేదమును వ్రాయ నారంభించిరి. వాటినుండియే సింధునదీతీరవాసులు ఋగ్వేదు లనియును గంగాయమునానదీతీరవాసులు యజుర్వేదు లనియును పిలువఁబడుచుండిరి. ఆచారవ్యవహారములయందును యజ్ఞయాగాది కర్మములయందును ఋగ్వేదులకును యజుర్వేదులకును కొంత భేదము కలదు. (యాజ్ఞవల్క్య కాలమునాఁడే యజుర్వేదము మరల రెండు భాగము లైనది. యాజ్ఞవల్క్య రచితమైనది శుక్లయజుర్వేదము లేక వాజసనేయసంహిత యనియును, తత్పూర్వము రచింపఁబడినది కృష్ణయజుర్వేదము లేక తైత్తిరీయసంహిత యనియును పిలువఁబడెను. అనఁగా యజుర్వేదులు మరల శుక్లయజుర్వేదులనియును కృష్ణయజుర్వేదులనియును రెండు తెగలుగా విభజింపఁబడిరి.)

యజుర్వేదము రచింప నారంభింపఁబడిన కాలమునాఁటి కీయార్యులెల్లరును పదమూఁడు నదుల యొడ్డులను నివసించుచుండిరని ఈ క్రింది యజుర్వేదమంత్రమువలన నూహింపనగు.

"...ఇమం మే గంగే, యమునే, సరస్వతి, శుతుద్రి, స్తోమం, స చ త పరుష్ణియా, అసిక్నియా, మరుద్వృధే, వితస్త, యార్జీకీయే, శృణు హ్యాసుషోమయా"

ఈ మంత్రమున నుదహరింపఁబడిన గంగాయమునలు దక్క మిగిలిన నదులలో నధికసంఖ్య సింధునది కుపశాఖలుగ నున్నవి.

## జాతులు

క్రమముగా నీయార్యులు తమ వ్యవహారములు నిర్వర్తించుకొనుటకొఱకు మూఁడు సంఘములుగా చేర్పడిరి. అందొక సంఘమువారు సాంఘిక, ఆర్థిక వ్యవహారములను నిర్వర్తించుచు గోత్రముల కరిష్టము లేకుండ కాపాడుచుండిరి. వేఱొక సంఘమువారు ఆయుధపాణులై క్రూరమృగముల యొక్కయు దస్యులయొక్కయు బాధ గోత్రములకు లేకుండ కాపాడుచుండిరి. మూఁడవ సంఘమువారు పశువులను కాయుట, వ్యవసాయము చేయుట వారిపనిగా చేర్పఱచుకొనిరి. ఈ మూఁడుసంఘముల వారే బ్రాహ్మణ, క్షత్రియ వైశ్యు లను పేర వ్యవహరింపఁబడుచుండిరి. ఈ యార్యులలోఁగల బ్రాహ్మణ క్షత్రియ వైశ్యభేదము లౌకికవృత్తులను తెలియఁజేయుట కేర్పడినదే గాని మఱొకదాని కేర్పడినది కాదు. ఒకప్పుడు బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు కావచ్చును, క్షత్రియుఁడు బ్రాహ్మణుఁడు కావచ్చును. వైశ్యుఁడు బ్రాహ్మణుఁడు కావచ్చును. బ్రాహ్మణుఁడు వైశ్యుఁడు కావచ్చును. క్షత్రియుఁడు వైశ్యుఁడు కావచ్చును. వైశ్యుఁడు క్షత్రియుఁడు కావచ్చును. ఈ మూఁడు తెగలును అప్పటి రాజ్యాంగవిధానమునం గల వేర్వేరు శాఖలతో కొంతవర కుపమానము చేసికొనవచ్చును. ఆర్యుల కెల్లరకిని సేవచేయువారు అనార్యు లగుటచే అనార్యులు నాల్గవజాతి యగు శూద్రులుగా పరిగణింపఁబడిరి.

## వివాహపద్ధతి

ఆకాలమునాఁటి స్త్రీపురుషులలో వివాహనియమము గాని నిర్బంధము గాని లేకపోవుటచే ఆర్యజాతి స్త్రీపురుషులెల్లరును అనార్యజాతి స్త్రీపురుషులతో విచ్చలవిడిగా సంచరించుచుండిరి. ఆర్యులలో ఉపనయనాదిసంస్కారము లేర్పడినపిమ్మట వీరికి ద్విజ లను నామము చేర్పడినది. ప్రప్రథమమున ద్విజుల వలన శూద్రస్త్రీకి కలిగిన సంతానమైనను సరే ద్విజులుగా భావింపఁబడుచుండిరి. వారెల్లరును ద్విజులాచరించు యజ్ఞయాగాదికర్మ లాచరించుట కర్హులుగనే యుండిరి. పరాశరస్మృతి ప్రచారములోనున్న కాలములో ద్విజులకును ద్విజులవలన నితరులకు కలిగిన సంతానమునకును భోజనప్రతిభోజనము లున్నట్లు *పరాశరస్మృతి చెప్పుచున్నది. శూద్రసంకీర్ణజాతులవలన ద్విజక్షేత్రమున కలిగిన సంతానములోఁ గూడ కొందఱు కొంతకాలము ద్విజులుగనే పరిగణింపఁబడిరి. ఇందులకు వసిష్ఠుఁడును, వసిష్ఠపుత్రులును, మందపాలుఁడును మందపాలపుత్రులును, అగస్త్యుఁడు మున్నగువారును నిదర్శనము.

శ్లో. అక్షమాలా వసిష్ఠేన సంయుక్తాధమయోనిజా
సారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం.

(మను 9-23)

ద్విజులయందుఁగల త్రివర్ణములయందును మొదట ఉత్తమ, మధ్యమ, అధమ జాతులు లేకుండినను కొంతకాలము గడచిపోయినపిమ్మట బ్రాహ్మణు లగ్రవర్ణముగను, క్షత్రియులు రెండవవర్ణముగను, వైశ్యులు మూఁడవవర్ణముగను చేర్పడిరి. ఇట్లేర్పడుటకుఁగల కారణము వారు నిర్వహించు కార్యములయందుఁగల ప్రాముఖ్యమే తప్ప వేఱు కాదు.

స్త్రీలు విచ్చలవిడిగా విహరించువారగుటచేతను, శూద్రు లనార్యు లగుటచేతను వీరిద్దఱును ద్విజులవలన పాపయోను లని పిలువఁబడుచుండిరి. ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట యే కారణముచేతనో ద్విజులలో మూఁడవజాతివా రగు వైశ్యులును పాపయోనులుగ పరిగణింపఁబడిరి.

తే. పరమ మైన యాధర్మంబు పట్టి పాప
యోను లగు కామినులును వైశ్యులును శూద్ర
ులును సుగతి గాంతు రనిన సజ్జనతఁ బరఁగు
బ్రాహ్మణులకు రాజులకును బ్రాఁతె సుగతి.

(భా-అను-3-319)

అని పరాశరుఁడు చెప్పినట్లు భారతమునఁ గలదు.

మఱికొంతకాలమునకు పరిపాలనమునందు రాజులకును నొకకలహము సంభవించెను. రాణివాసముపేరుతో కొందఱు (క్షత్రియ) కాంత లుండుటయు, ఆ రాణివాసస్త్రీలకు బ్రాహ్మణుని వలన జన్మించిన యాతఁడే ♦ మూర్ధాభిషిక్తుఁడై

---

* పరాశరస్మృతి, ప్రాయశ్చిత్తకాండ- అధ్యా 11-శ్లో 12—24.

♦ విప్రాన్ మూర్ధావసిక్తో హి క్షత్రియాయాం, విశః స్త్రియామ్
అంబష్ఠ, శూద్ర్యాం నిషాదో జాతః పారశవోఽపి వా. (యాజ్ఞ-92)

...లనము చేయుట కర్తవ్యమగుటయు, మూర్ధాభిషిక్తుడై రాజ్యపరిపాల
...ంచినవాడు బ్రహ్మచారియై స్త్రీసంపర్కము లేకుండుటయు ఆచా
...డెను. కాని మూర్ధాభిషిక్తులైన రాజులు తాముకూడ వివాహముచేసి
...ణులయందు తమకు పుట్టినవారే తమ తదనంతరము రాజులు కావలె
...ట్టిరి. బ్రాహ్మణులకును క్షత్రియులకును నడుమ నీ పోరాటము చిర
...గెను. పరశురాముని కాలము నాటికి బ్రాహ్మణక్షత్రియకలహము
... మందిరెను. ఆ కలహములో పరశురాముని నాయకత్వముక్రింద
... క్షత్రియులను నామమాత్రావశిష్టులుగాఁ జేసి కొంత కాలము
...తయు తామె పరిపాలించిరి.

## పాషండమతము

...ంలో ఆర్యావర్తదేశమున బుద్ధుఁడు, జైనుఁడు, మొదలగువారి కాల
ప్రతికూలమత మొకటి స్థాపింపఁబడి యది నానాటికి వృద్ధి యగు
... ఆ మతస్థులకు యజ్ఞయాగాదివైదికకర్మములయందు విశ్వాసము లేదు.
...రు వేదమతమునకు ప్రతికూలప్రచారమును చేయుచుండిరి. ఇదివఱకే
... రాజా లీ వేదప్రతికూలమతమునఁ జేరిరి. ఇప్పు డీ బ్రాహ్మణక్షత్రియ
... మతస్థుల వేదప్రతికూలప్రచారమున కెక్కువ తోడ్పడెను. క్షత్రి
...బ్రాహ్మణమతమును గౌరవించుట మానిరి. ఇట్లు కొంతకాలము గడచు
...త్రియులకు బల మెక్కువ యయ్యెను. అందుచే బ్రాహ్మణులు క్షత్రియ
...ంబడిక చేసికొని రాజులవివాహములకు సమ్మతింపవలసివచ్చెను.

...యేర్పాటు జరిగిన పిమ్మట బ్రాహ్మణులు తమమతములో నెక్కువ కట్టు
...చేయ నారంభించిరి. బ్రాహ్మణక్షత్రియవైశ్యులను ద్విజాలలో నుత్తమ
...ధమభేదము లేర్పడిన పిమ్మట అధమజాతికన్యలను నుత్తమజాతివారు
... చేసికొనవచ్చును గాని ఉత్తమజాతి కన్యలను అధములు చేసికొనరా
...చిరి. బ్రాహ్మణక్షత్రియవైశ్యులు కొంతకాలము శూద్రజాతికన్యకలను
... చేసికొనుట ఆచారమై యుండెడిది.

## అనులోమ వివాహములు

...వివాహములు మొదట యేవిధముగా నుండి పిమ్మట యే విధముగా
...ధర్మశాస్త్రముల నాధారముగాఁ జేసికొని విచారింతుము.

...దధాన శ్శుభాం విద్యా మాదదీతావరా దపి
...న్త్యా దపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులా దపి.
(మను-2-238)

...స్త్రియో రత్నా న్యథో విద్యా ధర్మ శ్శౌచం సుభాషితం
...వివిధాని చ శిల్పాని సమాదేయాని సర్వతః.
(మను-2-240)

...శూద్రైవ భార్యా శూద్రస్య సా చ స్వా చ విశః స్మృతే
... స్వా చైవ రాజ్ఞ శ్చ తా శ్చ స్వాచాగ్రజన్మనః.
(మను-3-13)

... క్షత్రియయా గ్రాహ్యః ప్రతోదో వైశ్యకన్యయా
...వసన స్యదశా గ్రాహ్య శూద్ర యోత్కృష్టవేదనే.
(మను-3-44)

...ర్థము:—"విద్యను శూద్రుని యొద్ద నుండినైనను గ్రహింపవచ్చును.
...మును చండాలుని యొద్దనుండినైనను గ్రహింపవచ్చును. స్త్రీని
...మునుండియైనను చేకొనవచ్చును. స్త్రీలు, రత్నములు, విద్య, ధర్మము,
... హితవచనము, శిల్పశాస్త్రము, ఇవి యెచ్చోటు నుండియైనను గ్రహింప
...——ఇది వసిష్ఠుఁడు, పరాశరుఁడు, వ్యాసుఁడు, మొదలగువారు నీచ
...ను గైకొనిన నాటి ధర్మమై యుండును. పిమ్మట చండాలకన్యక
...బడి బ్రహ్మ క్షత్రియ, వైశ్య, శూద్రులకు మాత్రమే అనులోమవివాహ
...ఁబడెను, 1 బ్రాహ్మణకన్య బ్రాహ్మణుని వరించినప్పుడు వరుని పాణి
...ను చేయవలెననియును, 2 బ్రాహ్మణుని క్షత్రియకన్య వరించినప్పుడు
...బాణముకొనను కన్య పట్టుకొనవలెననియు, 3 బ్రాహ్మణుని వైశ్యకన్య
...ప్పుడు కొరడాకొనయును శూద్రకన్యవరించిన వస్త్రముకొనను పట్టుకొన

వలె ననియును ధర్మశాస్త్రములు విధించినవి. ఇంతియుకాక శూద్రజాతిస్త్రీకి
బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు ఆశౌచము పట్టుటయు, శూద్రకన్యయందు బ్రాహ్మ
ణాదిద్విజులవలన కలిగిన సంతానమునకు దాయభాగ మిచ్చుటయు కూడ కలదు.

శ్లో. ఏకరాత్రం త్రిరాత్రం చ షడ్రాత్రం మాస మేవ చ
శూద్రే సపిండే వర్ణానా మాశౌచం క్రమశః స్మృతః.
(శంఖ-15-17)

శ్లో. త్ర్యంశం దాయా ద్ధరే ద్విప్రో ద్వావంశౌ క్షత్రియాసుతః
వైశ్యా జ స్సార్ధ మేవాంశ మంశం శూద్రాసుతో హరేత్.
(మ, 9-151)

ఇట్లు కొంతకాలము జరిగినపిమ్మట రాను రాను ద్విజులు శూద్రకన్యలను
వివాహము చేసికొనరా దని కొందఱు ధర్మశాస్త్రకర్తలు నిషేధించిరి.

శ్లో. "ఆప ద్యపి న క ర్తవ్యా శూద్రా భార్యా ద్విజన్మనా
తస్యాం తస్య ప్రసూతస్య నిష్కృతి ర్నవిధీయతే"
(శం-4-9)

ఈ ధర్మశాస్త్రకర్త లంతటితో నాగక శిక్షలను విధించుటయందు ద్విజుల
కంటె శూద్రుల కెక్కుడు శిక్షలను విధింపసాగిరి. దానితో సంకీర్ణజాతులకును
శూద్రులకునుఁ గూడ బ్రాహ్మణమతముపై ద్వేషము కలిగి ప్రతికూలప్రచారము
చేయసాగిరి. ఇదివఱకు క్షత్రియద్వేషమువలన బ్రాహ్మణమతము లేక వేదమత
మునకు కలిగిన ప్రబలనష్టమున కీ శూద్రద్వేషము మఱింత నష్టహేతువైనది.

ఈ దినములలో నే మహావీరుఁడు మొదలగు తీర్థంకరు లుద్భవించి జైనమత
మును వ్యాపింపఁజేసిరి. మఱి కొలఁదిదినములలో వేదమతమునకు ధూమకేతువో
యనునట్లు బుద్ధుఁ డావిర్భవించి వేదమతము తలయెత్తుట కవకాశము లేనంతటి
దెబ్బను కొట్టెను. బ్రాహ్మణమతము నామమాత్రావశిష్ట మయ్యెను. కొన్ని శతా
బ్దములవఱకు బ్రాహ్మణమత మేమూల నున్నదో చెప్పుట కవకాశము లేక
పోయెను. మఱల వేదమతమును వనేకమార్పులతో నిలువఁబెట్టుకొనుటకు బ్రాహ్మ
ణులకు దాదాపుగా వేయిసంవత్సరములు పట్టిన దని చెప్పవచ్చును.

ఈ వేయిసంవత్సరముల మధ్యమునందే యీ అష్టాదశపురాణములు, మ
న్వాది ధర్మశాస్త్రములు, రామాయణాది మహాకావ్యములు వ్రాయఁబడినవి.

## స్త్రీల స్వేచ్ఛ

ఇఁక స్త్రీలస్వేచ్ఛ ప్రథమమున నెట్లుండెనో అది నానాఁటి కెట్టి పరి
ణామమును చెందెనో యించుక చూతము.

ప్రప్రథమమున స్త్రీలకును పురుషులకును నెట్టి వివాహబంధము గాని,
వివాహనిబంధనలు గాని లేవు. స్త్రీ తన యిచ్చవచ్చిన పురుషునియొద్ద తన యిచ్చ
వచ్చినంతకాల ముండి తన కిచ్చలేకపోవగనే యా పురుషుని విడిచి పోవు
చుండెను. ఇందులకు త్రేతాయుగప్రారంభమునాఁటి పురూరవునితో కాపురము చేసిన
యూర్వశి మొదలు ద్వాపరయుగాంతమున శంతనునితో కాపురముచేసిన గంగ,
సత్యవతుల వఱకును మనకు నిదర్శనముగాఁ గాన నగుచున్నది. ఊర్వశి పురూర
వునితో కొంతకాలము కాపురముచేసి కొంత సంతానమునుఁ బడసి పురూరవుని విడిచి
పోయెను. గంగ శంతనుని వరించి యాతనివలన నెనమండుగురు పుత్రులను బడసి
తుదకు శంతనుని విడిచి పోయెను. సత్యవతి మొదట పరాశరునివలన నొకపుత్రునిఁ
బడసి పిమ్మట శంతనునియొద్దకు వచ్చి చిత్రాంగద విచిత్రవీర్యులను కనియెను. ఇట్టి
వానిని పురాణములనుండి పెక్కింటిని యెత్తి చూపవచ్చును. వీరు కనియెడు సం
తానమును పురుషుఁడు బాధ్యత వహించుటయో, స్త్రీ బాధ్యత వహించుటయో
స్పష్టముగా గోచరింపదు. కొందఱు కనిన పిల్లలకు పురుషులు బాధ్యతను వహిం
చుటయు, కొందరు కనినసంతానమునకు స్త్రీలు బాధ్యత వహించుటయు కలదు.
కొందరు కనిన సంతానమునకు స్త్రీపురుషు లిరువురును తమతమ బాధ్యతలను విడిచి
పెట్టి యా శిశువుల నేకొండచఱియలయందో యే యేటియొడ్డులయందో విడిచిపెట్టి
పోవుటయు కలదు. శకుంతల - ద్రోణుఁడు - కృపుఁడు - కృపి - గిరిక - కర్ణుఁడు
మొదలగువా రిందులకు నిదర్శనము.

ఇట్లు ప్రవర్తించు స్త్రీలు దోషు లని గాని వారిప్రవర్తనము ధర్మవిరోధ
మని గాని చెప్ప వలనుపడదు. ఆ కాలమున దేశమున వ్యవహరింపఁబడుచుండిన
యాచారమే యది. ఈ యాచారము రానురాను ప్రతిస్త్రీయును నొక్కొక్క

పురుషునకు చెందియుండవలె నను నియమముగను వచ్చినది. ఒక స్త్రీ యొకపురుషునకు చెంది యుండవలె ననఁగా నా స్త్రీ మఱియొక్కడును వేఱొకపురుషుని పొందరాదని యర్థము కాదు. ఒక స్త్రీ యొకపురుషునకు చెందియుండినను వేఱొక పురుషుఁడు వచ్చి యా స్త్రీని కోరినప్పు డా కోరఁబడిన స్త్రీ కోరినపురుషుని కోర్కె నీడేర్పవచ్చును. ఇది యొక కాలమునాటి అతిథి పూజ. శ్వేతకేతుని తల్లి, సుదర్శనుని భార్య యగు ఓఘవతి, యున్నగువా రిందులకు నిదర్శనము. ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట నొకనిని వివాహము చేసికొనినభార్య కొన్ని కొన్ని సమయములయందుఁ దక్క నితరులను పొందరా దని యొక ధర్మ మేర్పడెను. ఆ ధర్మ మెట్టిదన—(1) భర్తవలన తనకు సంతానము కలుగకపోయిన భర్త యనుజ్ఞను పొంది భార్య వేఱొకనివలన సంతానమును పొందవచ్చును. (2) భర్త దేశాంతరగతుఁడైనను, (3) చనిపోయినను, (4) సన్యసించినను, (5) నపుంసకుఁడైనను, (6) పాపియైనను, స్త్రీ మఱియొకభర్తను పెండ్లాడవచ్చును.

శ్లో. "నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ
పంచ స్వాపత్సు నారీణాం పతి రన్యో విధీయతే"

(పరాశర)

ఇట్లు కొంతకాలము చెల్లిన పిమ్మట స్త్రీ పునర్వివాహము మొదటికే యెత్తి వేయఁబడెను. ఇన్ని యేర్పాటులు చేసినను నింకను స్త్రీ రహస్యముగా వ్యభిచరించినచో నా వ్యభిచారదోషము రజోదర్శనముతో శుద్ధియగు నని ధర్మశాస్త్రకర్తలు చెప్పిరి.*

స్త్రీ లతికాముకలు గావున వీరికిఁ గల స్వేచ్ఛావిహారమును పూర్తిగా తొలఁగించుటకు వీ రెప్పుడును నొకరి యాధీనమునందే యుండవలె నని కూడ గట్టి పెద్ద యేర్పాటు చేసిరి (a) కులాంగనలు వ్యభిచరింపకుండ భర్తలు వారికి వస్త్రాలంకారముల నొసఁగి లాలించి బుజ్జగింపవలె ననియును, అలాగున పురుషులు వస్త్రాలంకారముల నొసంగి స్త్రీలమెప్పులను బడయకున్న స్త్రీలు వ్యభిచరించుట కవకాశ ముండు ననియును మనువు చెప్పెను. (b) ఇట్లు క్రమక్రమముగా నానాటికి స్త్రీలస్వేచ్ఛ తొలఁగింపఁబడిన పిమ్మట వితంతువులకు ఆహార, విహార, శయ్యాసనాదులయందు కఠినశాసనము లేర్పడెను. సహగమనము విధింపఁబడెను. ముండనదండన మేర్పడెను. వితంతువులు కాని స్త్రీలకు పాతివ్రత్యవిషయమున కఠినశాసనము లేర్పడెను. భర్తయే దైవముగా విధింపఁబడెను. భర్త యెట్టి యవగుణుఁడైనను నాతని భార్య ఆక్షేపింపరాదు. (c) భర్త జూదరి యైనను సరే, త్రాగుబోతైనను సరే రోగి యైనను సరే, ఉన్మత్తుఁడైనను సరే, పతితుఁడైనను సరే పేడి యైనను సరే వానిని భార్య విడిచిపెట్టరాదు.

ఈరీతిగా స్త్రీల స్వేచ్ఛ మూలచ్ఛేదము చేయఁబడెను.

## దాసీ స్త్రీలు

ఇంతవఱకును నేను వ్రాసినది భార్యల విషయము. భార్యలు కాక దాసీ స్త్రీ లనుపేర మఱికొందఱు స్త్రీలు కలరు. దాసీ స్త్రీ లనిపించుకొనువారు సాధారణముగా శూద్రస్త్రీలై యుందురు. వీరలకు వివాహ ముండదు. ఏ పురుషునింట వీరు దాసీలుగా నుందురో ఆపురుషునకు వీరు భోగ్యలు. వీరికి వ్యభిచారదోషము లేదు. కాని యొకనికి దాసిగా నున్నదానిని మాత్రము వేఱొకఁ డనుభవింపరాదు.

శ్లో. అవరుద్ధాసు దాసీషు భుజిష్యాసు తథైవ చ
గమ్యా స్వపి పుమాన్ దాప్యః పంచాశత్పణికం దమమ్.

(యాజ్ఞ-2-285)

అనఁగా—పొందఁ దగినవైనను నొకరియాధీనమం దుండునదియు నొకరి యనుభవమునం దుండు నదియు నగు దాసీని వేఱొకఁడు పొందిన యేబది పణము లపరాధముగా నీయవలె నని యర్థము. పూర్వము భూములు, గోవులు అలంకారములు, మున్నగువానితోఁ బాటు దాసీకన్యలనుఁ గూడ దానము చేయుటయు, అరణము పెట్టుటయుఁగూడ ఆచారమై యుండెడిది. ఇప్పటికిని జమీందారీసంస్థానము లలో దాసీల నరణముగా నిచ్చుటయు వారు అవివాహితలై తమ యజమానులకే

*"......రజసా శుధ్యతే నారీ, వికలం యా న గచ్ఛతి" (పరాశర-సప్త)

(a) మను, 9 అ-2,3.

(b) మను 3 అ-62.

(c) మను 9 అ-78-79.

కని పెట్టుకొనియుండుటయు, వారికి కలిగినసంతానము దాసీపుత్రులని పిలువఁబడుటయుఁగూడ కలదు.

అంతియకాక ధనము, ధాన్యము, మున్నగువానితోఁ బాటు పశువులను స్త్రీలనుఁ గూడ ఋణముగా వాడుకొనుటయు పిమ్మట వడ్డితోఁ గూడ ఋణము తీర్చుకొనుటయుఁ గలదు. ఈ పశువులను, స్త్రీలను నొకరియొద్ద ఋణముగా నున్న దినములలో ఋణముపుచ్చుకొనినవాని వద్దర పశువులకును స్త్రీలకును కలిగిన సంతానము ఋణప్రదాతకు వడ్డిగా నీయఁబడవలె నని యాజ్ఞవల్క్యస్మృతి యందు కలదు.

శ్లో. సంతతి స్తు పశు స్త్రీణాం రస స్యాష్టగుణా పరా
వస్త్రధాన్యహిరణ్యానాం చతు స్త్రి ద్విగుణా పరా

(యాజ్ఞ. అ. 2-పుట 38)

ఇంతవఱకు స్త్రీలయొక్క సంఘస్థితి నానాటి కెట్టిపరిణామమును చెందెనో సంగ్రహముగా వ్రాసితిని. ఇఁక వారి వివాహభేదములు, వారి యాచారవ్యవహారములునుఁ గూర్చి యించుక వివరించెదను.

## వివాహభేదములు

అనుశాసనికపర్వమున 1 బ్రాహ్మము 2 క్షాత్రము 3 గాంధర్వము 4 అసురము 5 రాక్షసము అని అయిదు వివాహములు మాత్రమే సూచింపఁబడెను. ఈ యైదు విధముల వివాహములలో బ్రాహ్మ, క్షాత్ర, గాంధర్వములు మాత్రమే ధర్మయుక్త మనియును అసుర రాక్షసములు ధర్మవ్యతిరేకము లనియును అనుశాసనికమునఁ జెప్పఁబడెను.

ధర్మశాస్త్రములయందును మఱికొన్ని పురాణములయందును 1 బ్రాహ్మ 2 దైవ 3 ఆర్ష 4 ప్రాజాపత్య 5 అసుర 6 గాంధర్వ 7 రాక్షస 8 పైశాచము లని యెనిమిది వివాహములు సూచింపఁబడెను. ఈవివాహపద్ధతి యెట్టిదో యిఁక తెలిసికొనవలసియున్నది. ధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడిన యెనిమిదివివాహముల లోని బ్రాహ్మ, రాక్షస, అసుర, గాంధర్వములకును పంచవిధవివాహములలోని బ్రాహ్మ, రాక్షస, అసుర, గాంధర్వములకును నేమియు భేదము లేదు. పంచవిధ వివాహములలోని క్షాత్రము గాంధర్వమునకు చేరువగా నుండును. పంచవిధ వివాహములలో లేనివి దైవ, ఆర్ష, ప్రాజాపత్య, పైశాచములు. బ్రాహ్మణ దైవ ఆర్ష, ప్రాజాపత్యములకు నామమాత్రభేదము తప్ప వేరు లేదు. పైశాచము బలిమి చెఱవంటిది.

ఈ యెనిమిది వివాహములలో 1 బ్రాహ్మ 2 దైవ 3 ఆర్ష 4 ప్రాజాపత్య 5 అసుర 6 గాంధర్వములు బ్రాహ్మణులకు కూడు నని మనువు చెప్పెను. శంఖుఁడు అసురగాంధర్వములను నిషేధించెను. మొత్తముపై పెల్లరచే నిషేధింపఁబడిన వివాహము పైశాచము. మిగిలిన యేడువివాహములును నేదో యొక కాలమున సర్వజనాంగీకారములై యున్నవే యై యుండవలెను. అంతియకాక యీ వివాహము లన్నియు నేకకాలమున పుట్టినట్లగపడవు. మొదట పైశాచవివాహధర్మమునుండి క్రమముగా బ్రాహ్మవివాహధర్మమువఱకును ఆ యా కాలమునాఁటి నాగరికతలను బట్టి వృద్ధిపొందినట్లు కనఁబడుచున్నది. ఇందు 1 పైశాచవివాహధర్మమునకు వేదోక్తము లగు కర్మ లెవ్వియు నవసరము లేవు. ఏలయన పైశాచవివాహ మించుమించుగా పశుధర్మము. ఈపద్ధతి కృతయుగములో మనుష్యులు పశుతుల్యులుగా నుండినప్పటి యాచారమై యుండవలెను. అప్పటికి వేదరచనయే ప్రారంభమైయుండదు. 5 రాక్షసమనఁగా యుద్ధమున తలిదండ్రులను జయించి బలవంతముగా కన్య నెత్తికొని వచ్చుట. ఇదియు నించుమించుగా పైశాచమునకు దాదాపుగా నున్న వివాహమే. నేను దీనిని నాగరికతవహించిన పైశాచమని చెప్పనొప్పు. కావున దీనికిని మంత్రవిధి యవసర ముండదు, అంతియకాక యీ కాలమునాటికిని మంత్రములు పుట్టి యుండవు. 3 గాంధర్వమనఁగా తలిదండ్రుల యనుమతితో నవసరము లేకుండ కేవలము వధూవరులు రహస్యముగా మోహమునఁ జేసికొనిన వివాహము. దీనికిని మంత్రవిధి లేదు. శకుంతలను కణ్వాశ్రమమున దుష్యంతుఁడు చేసికొనిన వివాహమే దీనికి తార్కాణము. ఈసందర్భమున దుష్యంతుఁడు శకుంతలతో......

"వనజనేత్ర గాంధర్వవివాహ మతిర
హస్యమును సమంత్రకమును నగుచు నొప్పు."

అని చెప్పినట్లు భారతమున వ్రాయఁబడియుండుటచే గాంధర్వమును అమంత్రక వివాహ మని చెప్ప నొప్పు.

4. అసురము: ఇది కన్యకు వెల యిచ్చికొనుట. కొందఱు ఋషులు బ్రాహ్మణులకీ వివాహము నిషేధించుటచే నిదియు నమంత్రకవివాహమై యుండ నొప్పు. 5 ప్రాజాపత్య 6 ఆర్ష 7 దైవ 8 బ్రాహ్మము లనం బడు నాలుగు వివాహములను నించుమించుగా నొకే పద్ధతిపై జేర్చదగిన వివాహములగుటచే నివి యజుర్వేదము రచింపఁబడిన పిమ్మట యేర్పడిన సమంత్రకవివాహములై యుండ వచ్చును. కాని యీ యెనిమిదివిధముల వివాహములను ధర్మశాస్త్రములు రచింపఁబడు కాలమువఱకును ప్రచారమునందున్నట్లును పైశాచవివాహపద్ధతికి మాత్రము దండనము విధింపఁబడుచున్నట్లును ధర్మశాస్త్రములు వాకొనుచున్నవి. బౌద్ధమతము వ్యాప్తిలోనికి వచ్చిన పిమ్మట యీ ధర్మశాస్త్రము లన్నియును పెక్కుమార్పులను పొందవలసివచ్చినవి.

ఇప్పుడు బ్రాహ్మణులలో బ్రాహ్మము-అసురమిశ్రితమగు బ్రాహ్మము మాత్రము వ్యాప్తియందున్నది. మిగిలినవి శూద్రజాతియందు కొంతవఱకు కలవు.

## సంతానము

ఇతః పూర్వకాలమునాఁటి సంతానభేదములను నించుక మా చదువరులకుఁ జూప జేసెదను.

1 ఔరసుఁడు, 2 పుత్రికాపుత్రుఁడు, 3 క్షేత్రజుఁడు, 4 దత్తుఁడు, 5 కృత్రిముఁడు, గూఢజుఁడు, 7 అపవిద్ధుఁడు, 8 కానీనుఁడు, (9) సహోఢుఁడు 10 పౌనర్భవుఁడు, 11 స్వయందత్తుఁడు, 12 క్రీతుఁడు. అని పుత్రులు పండ్రెండు విధములుగా నుండిరి.

1 ఔరసుఁ డనఁగా స్వజాతిధర్మపత్నియందు తనకు గలిగిన సంతానము.

2 పుత్రికాపుత్రుఁ డనఁగా తన కుమార్తెకు కలిగిన పుత్రుఁడు.

3 క్షేత్రజుఁ డనఁగా తండ్రి నియోగమువలన తల్లి వేఱొకనివలన కనిన సంతానము.

4 దత్రిముఁ డనఁగా తల్లిదండ్రు లుదకదానముతో దత్తతగా నీయఁబడిన పుత్రుఁడు.

5 కృత్రిముఁ డనఁగా తల్లిదండ్రులులేక యొక్కడనో తిరుగు బాలుని స్వీకరించిన వాఁడు కృత్రిముఁ డనం బడు.

6 గూఢజుఁ డనఁగా తండ్రి యెవఁడో తెలియఁబడక తన గృహమున తన భార్యకుఁ గలిగిన పుత్రుఁడు.

7 అపవిద్ధుఁ డనఁగా తల్లిదండ్రులచే విడువఁబడిన వాఁడు.

8 కానీనుఁ డనఁగా పెండ్లికాకమునుపు కన్య పితృగృహమున కనిన పుత్రుఁడు.

9 సహోఢుఁ డనఁగా పెండ్లికాలమునను తెలిసి గాని తెలియక గాని గర్భిణి యైన స్త్రీని పెండ్లాడిన ఆమెకుఁ గలిగిన పుత్రుఁడు ఆమెను వివాహము చేసికొనినవానికి పుత్రుఁ డగును.

10 పౌనర్భవుఁ డనఁగా భర్తను విడిచిపెట్టిన స్త్రీ గాని భర్తచే విడువఁబడిన స్త్రీ గాని వితంతువు గాని యెవని వలన సంతానము కనునో ఆ పుత్రుఁడు, కనిన వానికి పౌనర్భవపుత్రుఁ డగుచున్నాఁడు.

11 స్వయందత్తుఁ డనఁగా తనంతట తానే యొకరికి పుత్రునిగా నీఁబడినవాఁడు.

12 క్రీతుఁ డనఁగా ధన మిచ్చి కొనిన పుత్రుఁడు.

ఈ పండ్రెండుగురు పుత్రులును దాయభాగమును పొందుటకును పితృకర్మ లాచరించుటకును నర్హులే యగుచున్నా రని ధర్మశాస్త్రములును పురాణములును చెప్పుచున్నవి. (a) అందులో ఔరసుఁడు ముఖ్యుఁడు. (b) ధర్మశాస్త్రములును, పురాణములను రచింపఁబడు కాలము వఱకును నీ ద్వాదశవిధపుత్రులును ద్విజుల యందు సర్వకర్మములకును యోగ్యులుగా నుండినను, రానురాను దేశమున నాగ

(a) మను, అ 9-180; యాజ్ఞ, అ 2-130.

(b) క. అని భీష్ముఁడు చెప్పెను ని
ట్లను నా పన్నిదువురును ధరాధిప యోగ్య
త్వనిరూఢు లెల్లకర్మం
బున కౌరసుఁ డందులోన ముఖ్యుం డరయన్. (భారతము)

రిక అభివృద్ధి యైన కొలఁదియును నీతిమాను లగు పుత్రులు నిషేధింపఁబడి ఔరసుఁడును దత్తుఁడును మాత్రమే సర్వకర్మములకును యోగ్యులుగా నంగీకరింపఁబడిరి. మిగిలినపదిమంది పుత్రులును అనార్యు లగు శూద్ర సంకీర్ణజాతులయం దక్కడక్కడ యుపస్థితులు కాన నగుచున్నారు. ఈ పదిమంది పుత్రులును నీకాలమునను నీతిమానులవలె కాన నైనను ఆకాలము నాఁటికి మాత్రము వారు నీతిదూరులు కారు. మన పురాణములలో కాన నగుచున్న పెక్కండ్రు ఋషులు, రాజులు కూడ యీ పదివిధపుత్రులలోనివారై యున్నారు. భారద్వాజుఁడు, వ్యాసుఁడు కృపుఁడు, కృపి, శకుంతల, కర్ణ, ధృతరాష్ట్రపాండురాజులు, ధర్మజాదులు, ద్రోణుఁడు మున్నగు వారి చరిత్రములను బాగుగా పరిశీలించిన వీ రే విధ మగు పుత్రులుగ పరిగణింపఁబడుదురో పాఠకులే తెలిసికొనఁ గలరు.

## ద్విజుల మాంసభక్షణము

మాంసభక్షణ మార్యులలో నాదినుండియును కలదు. సింధుతీరవాసులగు చాలకాలమువఱకును వేఁటలను బట్టుటయే వృత్తిగా నుండెను. ఆర్యులు బ్రహ్మావర్త ఆర్యావర్త దేశములలో బాగుగా స్థాన మేర్పాటు చేసికొనిన పిమ్మట చాల కాలము వఱకును ప్రధానమాంసభక్షకులుగ నుండిరి. ప్రధానధర్మశాస్త్రము లన్నియును మాంసభక్షణము నంగీకరించినవి. పితృకార్యములలో పెట్టి పదార్థము లను బట్టి పితరు లెంతకాలము తృప్తి నొందెదరో మనుధర్మశాస్త్రమున నిట్లు వ్రాయఁబడెను.

“......తిలలు, బియ్యము, మినుములు, నీరు, కందములు, ఫలములు వీనితో శ్రాద్ధము చేసినట్టయిన పితరు లొక్క మాసము తృప్తి పొందెదరు.—చేఁపల మాంసమువలన రెండు మాసముల వఱకును, జింకమాంసము వలన మూడు మాసములవఱకును, గొఱ్ఱెమాంసముతో నాలుగుమాసముల వఱకును పక్షులమాంసముతో నైదుమాసములవఱకును, మేఁకమాంసముతో ఆరుమాసములవఱకును, చారలజింకమాంసముతో నేడు మాసముల వఱకును, కృష్ణమృగమాంసముతో నెనిమిది మాసములవఱకును, దుప్పిమాంసముతో తొమ్మిది మాసములవఱకును, ముండ్ల పంది అడవిదున్నపోతు మాంసములతో పది మాసముల వఱకును, కుందేలు తాఁబేలుమాంసములతో పదునొకండు మాసములవఱకును, తెంపలి మేఁకపోతు మాంసముతో పండ్రెండు సంవత్సరములవఱకును పితరులు తృప్తి పొందెదరు. ముండ్లు గలచేఁప ఖడ్గమృగము, ఎఱ్ఱనిమేఁకపోతు మాంసముతో చేసిన చిరకాలము పితరులు తృప్తి చెందెదరు.* శ్రాద్ధమందు విధిప్రకారము వరింపఁబడిన బ్రాహ్మణుఁడు దోష మని మాంసమును భుజింపకుండిన నతఁడు ఇరువదియొక్క జన్మము పశువుగాఁ బుట్టును (a) యజ్ఞముకొఱకే, పశువులు బ్రహ్మదేవునిచే సృజింపఁబడెను. ఆ యజ్ఞము చేసిన లోకమంతయు క్షేమమును పొందును. కావున యజ్ఞమందు చేయు పశుహింస హింస కాదు (b) అని వారి మతము.

జైన, బౌద్ధమతములు తీవ్రముగ ప్రచారములోనికి వచ్చువఱకును మాంసభక్షణ మిట్లు నిరాఘాటముగా సాగుచుండెను. బౌద్ధమతము వృద్ధియై బ్రాహ్మణమతము క్షీణించిన దినములలో కొంతవఱకు మాంసభక్షణము తగ్గినట్లు కనఁబడుచున్నది. బౌద్ధమతముయొక్క ప్రధానసూత్రము అహింస. రెండవది జాతిభేదము తొలఁగించుట. ఈ మతము లోకమున నతిశీఘ్రముగా వ్యాపించిన వెంటనే బ్రాహ్మణులు తమమతమును కొంతవఱకు సవరించుకొని కొన్ని కొన్ని వేళలలో తక్క తక్కిన కాలములలో మాంసభక్షణము చేయరా దని శాసించిరి. ఆ సవరణ యెట్లు చేయఁబడినదో చూడుఁడు.

“......మధుపర్కము, యజ్ఞము, శ్రాద్ధములను మాత్రము జంతుహింస చేయవచ్చును. మధుపర్క మనఁగా వివాహవిధులలో గోవును చంపు విధి. వేదముయొక్క తత్త్వజ్ఞుఁ డెఱింగిన ద్విజుఁడు ఈ మధుపర్కము మొదలగు విషయము లందు జంతుహింస చేసిన తన్నును ఆ జంతువును కూడ సద్గతి బొందించును. చరాచరవిషయమందు వేదమందు విధింపఁబడిన హింసను హింస యని తలంపరాదు. వేదమునుండియే ధర్మము ప్రకాశించుచుండుటచేత ఆ వేదహింస పుణ్యముగనే పరిగణింపఁబడును. ఒక బ్రాహ్మణుఁడు తన్ను మాంసము భుజింపవలయు నని ప్రార్థించునపుడు తప్పక మాంసము భుజింపవలయును..........”(మను)

* మను-అ 3-శ్లో 26 to-72.

(a) మను. అ 5-35.

(b) మను. అ 5-39.

ఋషిరీతిగా బ్రాహ్మణులకు మాంసభక్షణమువలన దోషము లేదని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ మాంసభక్షణము క్రీ.శ. 7-8 శతాబ్దముల వఱకును నిరాఘాటముగ సాగుచునే యుండెను. పిమ్మట కలికాలమునను

శ్లో. "అగ్నిహోత్రం గవాలంభం సన్న్యాసం పలపైతృకం
దేవరాచ్చ సుతోత్పత్తిః కలౌపంచ వివర్జయేత్"

అను శ్లోకము వ్రాయబడి అందు మధుపర్కసమయమున గోవును చంపుట, పితృకార్యములలో మాంసము పెట్టుట మఱిదివలన పుత్రులను బడయుట మున్నగునవి నిషేధింపబడెను.

ఈ విధముగా బ్రాహ్మణులు మాంసభక్షణము మానుకొనుట కనేక శతాబ్దములు పట్టినవి. ఇన్ని శతాబ్దములు పట్టినను, 1. మైథిలులు, 2. సారస్వతులు, 3. ఉత్కళులు, 4. గౌడులు, 5 కాన్యకుబ్జులు, ఇప్పటికి మాంసభక్షకులుగనే యున్నారు. వింధ్యకు దక్షిణమునం గల ఆంధ్రులు, మహారాష్ట్రులు, ద్రావిడులు మున్నగువారు మాత్రము మాంసభక్షకులు కాలేదు. ఇందుకు కారణము బ్రాహ్మణమతముకంటె బౌద్ధమతమే ముందుగా నీ దక్షిణాపథమునను కళింగరాజ్యమునను వ్యాపింపబడియుండవలెను. పిమ్మట బ్రాహ్మణమత మీ భాగమున ప్రవేశించి యుండవలెను. ఏల యన ధర్మశాస్త్రముల కాలము నాంటికి మనదేశము లన్నియు కర్మభ్రష్టము లైన *నిషేధభూములుగనే వ్రాయబడెను.

## బ్రాహ్మణ మతవ్యాప్తిగల దేశములు

బ్రాహ్మణమత మే భాగమునం బుట్టెనో యెంతవఱకు వ్యాపించెనో యెంతవఱకు ధర్మశాస్త్రకర్తలు పుణ్యభూములుగ పరిగణించిరో యించుక తెలిసికొనుటకు ప్రయత్నించెదము.

1. బ్రహ్మావర్తదేశము :—(a) సరస్వతి యనియు, దృషద్వతి యనియుం జెప్పబడెడు రెండు దేవనదులకును నడుమ గల ప్రదేశము దేవతలచే నేర్పఱుపం బడిన బ్రహ్మావర్తదేశ మని చెప్పబడును. ఆర్యులు మొదట యిక్కడకు వచ్చి ఋగ్వేదము వ్రాయుటకు ప్రారంభించుటచే దీని కీ మాహాత్మ్యము కలిగి యుండవచ్చును. అందుచేతనే ఆదేశమందెల్లప్పుడును మహనీయులు వసించుచుందురనియును, బ్రాహ్మణాదివర్ణస్థులకును, సంకీర్ణజాతులకును శిష్టాచారము పారంపర్యముగా నచ్చోటనుండియే కలుగుచున్నదనియును (b) మనుస్మృతి చెప్పుచున్నది.

2. బ్రహ్మర్షిదేశము :—(c) బ్రహ్మావర్తమునకు పిమ్మట పవిత్రమైన దేశము బ్రహ్మర్షిదేశము. కురుక్షేత్రము, మత్స్యదేశము, పాంచాలము, శూరసేనము కలిసి బ్రహ్మర్షిదేశ మని పిలువబడును. ఆర్యులలో రెండవ తెగవారిచ్చటకు వచ్చి యజుర్వేదము వ్రాసిన ప్రదేశమగుటచేం గాబోలు దీని కీ ఘనత కలిగినది. బ్రహ్మావర్తము ఋగ్వేదులకు నిలయ మనియు, బ్రహ్మర్షిదేశము యజుర్వేదులకు నిలయ మనియు గ్రహింపవలెను. ఈ కురు, మత్స్య, పాంచాల, శూరసేనములలో బ్రాహ్మలు నివసించుటచేతకూడ నీ దేశములకు పవిత్రతయందు రెండవస్థానము కలిగినది. కావున నైదేశములలో నుద్భవించిన బ్రాహ్మణులనుండి యెల్లరును తమ తమ ధర్మములను తెలిసికొనుచుండిరి.

3. మధ్యదేశము(d):—ఇక మూడవస్థానము మధ్యదేశమున కీయంబడెను. మధ్యదేశమనంగా నార్యులు క్రమముగా తూర్పునకు వ్యాపించిన ప్రదేశము. ఈ మధ్యదేశమునకు తూర్పున ప్రయాగయును దక్షిణమున వింధ్యపర్వతమును పశ్చిమమున వినశన (సింధు) దేశమును ఉత్తరమున హిమాలయమును కలవని స్మృతికర్త చెప్పుచున్నాడు.

బౌద్ధమతకాలమువఱకును నీ మూడు ప్రదేశములనే, వరుసక్రమమున నొకదాని వెనుక నొకదానిని పవిత్రమైనవిగా గ్రహించుచుండిరి. బౌద్ధమతమునకును బ్రాహ్మణమతమునకును కొన్ని విషయములలో నైక్యము కుదిరిన పిమ్మట మగధదేశము కూడ పవిత్రభూమిగా భావింపబడి ఆర్యావర్త మను నామముతో దానికి పవిత్రతయందు నాల్గవస్థాన మొసంగబడెను.

5. ఆర్యావర్తము :—ఈ ఆర్యావర్తమునకు తూర్పున పూర్వసముద్రము, దక్షిణమున వింధ్య, పశ్చిమమున పశ్చిమసముద్రము, ఉత్తరమున హిమాలయముగా పరిహద్దు లీయబడెను. కృష్ణసారమృగము చరించు నీ ప్రదేశము మాత్రమే యజ్ఞ మాచరించుటకుం దగిన కర్మభూములనియు మిగిలిన దేశములన్నియు మ్లేచ్ఛదేశములనియును స్మృతికర్తలు నిర్ణయించిరి. (a)

ఇట్లు నిర్ణయించుటకు కారణ మేమన నీ దక్షిణదేశములలో ముందుగా బౌద్ధమతము బాగుగా నాటి కెల్లానినది. ఉపనయనాది సంస్కారములును యజ్ఞయాగాదులును నీ ప్రాంతమున లేవు. బ్రాహ్మణమతమునందు వీరికి గౌరవము లేదు. అందుచే నీ దేశముల నేలుచుండిన రాజుల నెల్లరిని బ్రాహ్మణమతస్థులు శూద్రులుగా భావించిరి.

1. పౌండ్రము, 2. ఓఢ్రము, 3. ద్రవిడము, 4. కాంభోజము, 5. యవనము, 6. శకము, 7. పారదము, 8. పహ్లవము, 9. చీనము, 10. కిరాతము, 11. దరదము, 12. ఖశము, అను దేశముల నేలిన వారందఱును శూద్రు లని స్మృతికర్తలు చెప్పుచున్నారు.(b)

ఇదిగాక కళింగ, ఔశీనర, పుళింద దేశములు పరిపాలించినవారు కూడ శూద్రులనియే భారతకర్త చెప్పెను.(c) వీరు శూద్రులగుటకు బ్రాహ్మణపరాభవమే కారణ మఁట.

## తీర్థములు

శంఖస్మృతియం దుదహరింపబడిన తీర్థము లన్నియు కూడ నుత్తరహిందూస్థాన మగు ఆర్యావర్తభూములలోనివే గాని దక్షిణభూములలోనివి కావు.

శంఖస్మృతియందలి తీర్థము లివి:—1 గయ, 2 సోమతీర్థము, 3 పుష్కర శిరస్సు, 4 ప్రయాగ, 5 నైమిశారణ్యము, 6 అయోధ్య, 7 అమరకంటకము, 8 కాశి, 9 కురుక్షేత్రము, 30 భృగుతుంగ, 11 మహాలయము, 12 సప్తారణ్యము 13 అవికూపము, 14 గంగ, 15 యమున, 16 నర్మద.

దీని బట్టి బ్రాహ్మణమతము లేక వేదమతము మొదట బ్రహ్మావర్తదేశమునను, పిమ్మట బ్రహ్మర్షిదేశ మని పిలువంబడు కురు, మత్స్య, పాంచాల, శూరసేనదేశములను, తరువాత మధ్యదేశమునను, అటుపిమ్మట ఆర్యావర్తమునను వ్యాపించినట్లు తెలియ నగు.

ప్రాయశః శంకరుని కాలమునకో లేక శంకరునకు పిమ్మటనో మన దక్షిణభూముల కీ బ్రాహ్మణమతము వ్యాపించియుండవలెను. దక్షిణదేశమునం గల మన పంచద్రావిడులకును, ఉత్తరదేశమునం గల పంచగౌడులకును ఆచారవ్యవహారములందును, సంబంధబాంధవ్యములందును నేమియు సంబంధము లేదు. ఉత్తరదేశమందు వ్రాయబడిన మన్వాదిధర్మశాస్త్రము లుత్తరదేశములకొఱకు నుద్దేశింపబడినవే కాని దక్షిణదేశవాసుల నుద్దేశింపబడలేదట్లు యాజ్ఞవల్క్యాదిస్మృతుల యందు స్పష్టముగ వ్రాయబడియుండెను. మనదేశముల కవి యుద్దేశింపబడి యుండినచో మన పవిత్రక్షేత్రము లగు శ్రీజగన్నాథము, రామేశ్వరము, తిరుపతి, గౌతమి మున్నగునవి కూడ నా స్మృతులయందు చేర్పంబడియే యుండును.

## శారదా చట్టము

ఇప్పుడు శారదాచట్టమువలన సంఘమునకు కీడు కలుగుననియు, పూర్వాచారములకు భంగము కలుగు ననియును, శాస్త్రము లొప్పుకొన వనియును స్త్రీలనీతికి భంగము కలిగింతు రనియును వాదించు పూర్వాచారప్రియులు ఈ వ్యాసమున వ్రాయబడిన పూర్వాచారముల నెల్ల చక్కగా గమనించి సంఘము నాంనాటి కెట్లు మార్పు నొందెనో తెలిసికొనఁగోరెదను. పూర్వాచారమే కావలెనని పట్టు పట్టువారు ఈ వ్యాసమున నుదహరింపబడిన పూర్వాచారముల నెల్ల మరల ప్రవేశపెట్టుకొనుటకు సమ్మతింతురేని కూడ ఆలోచించుట యుక్తము.

---

* మను-2-22—2-23—10-44

(a) శ్లో. సరస్వతీ దృషద్వత్యో ర్దేవనద్యో ర్యదంతరమ్
తం దేవనిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే (మను-అ 2—17)

(b) మను-అ 2—18.

(c) శ్లో. కురుక్షేత్రం చ మత్స్యాశ్చ పాంచాలా శ్శూరసేనకాః
ఏష బ్రహ్మర్షిదేశో వై బ్రహ్మావర్తా దనంతరః (మ-2—18)

(d) శ్లో. హిమవద్వింధ్యయో ర్మధ్యం యత్ప్రాగ్ వినశనా దపి
ప్రత్యగేవ ప్రయాగాచ్చ మధ్యదేశః ప్రకీర్తితః (మను-2-21)

(a) శ్లో. ఆ సముద్రాత్తు వై పూర్వా దాసముద్రాత్తు పశ్చిమాత్
తయోరేవాంతరం గిర్యో రార్యావర్తం విదు ర్బుధాః మను-2-22)

శ్లో. కృష్ణసార స్తు చరతి మృగో యత్ర స్వభావతః
స జ్ఞేయో యజ్ఞియో దేశో మ్లేచ్ఛదేశ స్త్వతః పరః (మను-2-23)

... ... ... ... ...

(b) శ్లో. పౌండ్రకా శ్చౌడ్రద్రవిడాః కాంభోజా యవనా శ్శకాః
పారదాపహ్లవా శ్చీనాః కిరాతా దరదాః ఖశాః. (మను-10-44)

(c) క. ద్రవిడకళింగోశీనర-యవన శకపుళింద నృపులు అవనిసురపరా
భవమునఁ గాదే ధరణీధవ పొందిరి తొల్లి శూద్ర తాదాత్మ్యంబున్.
(అను-2-143)